

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


# నేడు జరిగే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయండి



**నెల్లూరు వైద్యం, మే 2, ప్రభాతవార్త** నేడు నెల్లూరు నగరానికి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌లు నెల్లూరు నగరానికి విచ్చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ తెలిపారు. సాయంత్రం 6.15 నుంచి కేవీఆర్ పెట్రోల్ బంక్ నుంచి నర్తకి సెంటర్ వరకు భారీ రోడ్ షో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభ ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మాజీ మంత్రి నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి రేపు జరిగే పర్యటన వివరాలను వెల్లడించారు. 3వ తేది నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ మైదానంలో , హెలి క్యాప్టర్‌లో చంద్రబాబు, పవన్ కళ్యాన్‌లు ల్యాండ్ అవుతున్నారన్నారు. సాయంత్రం 6.15 నిమిషాలకు కేవీఆర్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి ఆర్టీసి బస్టాండ్, వీఆర్సీ సెంటర్ అంబేద్కర్ బొమ్మ, గాంధీబొమ్మ మీదుగా, నర్తకి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుం టారన్నారు. ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుంటారన్నారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద వారు బహిరంగ సభలో ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. ఈ రోడ్ షోకి టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని నారాయణ కోరారు.

## 'పేట' దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన వైసిపి అభ్యర్థులు



**అనుమసముద్రంపేట, మే2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ దర్గాను గురువారం నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలు సందర్శించి ప్రత్యేక పూజ లు నిర్వహిం చా రు. పేటకు వచ్చిన వారికి స్థానిక ప్రజా ప్రతిని ధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీహజరత్ ఖాజారహమతుల్లా నాయబ్‌రసూల్, దొరసాన మ్మల సమాధులను దర్శించుకున్నారు. ఈసంద ర్భంగా వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్ర మైన ఏఎస్‌పేట దర్గాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం వైసిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి నివాసంలో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మేకపాటి విక్రమ్‌రెడ్డి గ్రామాల వారీగా నాయకులను ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డికి పరిచయం చేశారు. మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎంపిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేలా అందరం సమిష్టిగా కష్టపడుదామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పద్మజారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ షౌకత్‌అలీ, మండల కో–ఆ ప్షన్ సభ్యులు సయ్యద్ సందాని, మండల నాయకులు అంబవరపు కోటిరెడ్డి, పఠాన్ ఖాదర్‌బాషా, జకీర్ ముజీర్, అనుమసముద్రం ఉప సర్పంచ్ షేక్ షిరాజ్‌అలీ, తిరుపతిరెడ్డి, పెద్ద ఎత్తున ముస్లిం యువకులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటిష్టంగా ఎన్నికల ఏర్పాట్లు




**నెల్లూరు అర్బన్, మే2, ప్రభాతవార్త** ఓటుహక్కు వినియోగంపై రాబోయే పది రోజులు స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులకు సూచించా రు. గురువారం జిల్లా కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల కమిషనింగ్, పోలింగ్ అధికారులకు శిక్షణ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, కుర్చీలు, తాగునీటి వసతి ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగంపై ఓటర్ హెల్ప్‌లైన్ కేంద్రాలను అన్ని నియోజకవర్గాల కంద్రాలు, మున్సిపాలిటీ కేంద్రాల్లో ఈ నెల 4వ తేదీలోగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను ఈ నెల 8వ తేదీ లోగా ఏర్పాటు చేసుకుని ట్రైల్‌రన్ చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు అందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ లొకేషన్లలో వీల్‌చైర్ ఏర్పాటు చేస్తున్నామని, అవి వినియోగం అయ్యే విధంగా బిఎల్వోలు చూడాలన్నారు.

## హోమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి





**నెల్లూరు కార్పొరేషన్, మే 2, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే నెల 3వ తేదీ నుంచి చేపడుతున్న హోమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని 117– నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగంలో ఎన్నికల మైక్రో అబ్జర్వర్‌లు, హోమ్ ఓటింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 153 మంది ఓటర్లు హోమ్ ఓటింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోనున్నారని తెలిపారు. వారంతా వారి గృహాల్లోనే ఉండి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు. ఓటింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన రూట్‌మ్యాప్ ను సిద్ధం చేసామని వివరించారు. 5 మంది ఎన్నికల అధికారులకు సెక్టార్ ల వారీగా భాద్యతలు అందించి, ఓటర్లను వారి గృహాల్లో కలిసి ఓటు హక్కు వినియోగం గురించి ముందుగానే తెలియజేస్తున్నామని ఆర్ ఓ తెలిపారు. ఓటర్ల గృహాలను మార్క్ చేసిన నిర్దిష్టమైన రూట్ మ్యాప్ కు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ, ప్రణాళికాబద్దంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

## జగనన్న పరిపాలనలో అందరికి సంక్షేమఫలాలు



**చేజర్ల మే 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో జగనన్న పరిపాలనలో ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలకు అవసరమైన అనేక సంక్షేమపథకాలను అబివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చేజర్లలలో గురువారం నెల్లూరు పార్లమెంట్ వైకాపా అభ్యర్ధి వేణుంబాక విజయసాయిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అలాగే చేజర్లల బస్టాండ్ సెంటర్‌లో రోడ్డు షో నిర్వహిం చారు. పార్టీనాయకులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో జగనన్న మ్యానిపెస్టు పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఉందని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో పెండింగ్‌లో వున్న హైలెవల్ కెనాల్‌ను అదికారంలోకి వచ్చిన అనంతరం పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారద్యంలో ఎంతో అబివృద్ధి చెందిందని తెలి పారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొని వచ్చి అందరికి ఉచితంగా విద్యను అందిస్తున్నారని అన్నారు. మే 13 వ తేది జరిగే ఎన్నికలలో వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు చేజర్ల ఎంపిపి తూమాటి విజయబాస్కర్‌రెడ్డి, జడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్ధసారది, వైకాపానాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని పార్టీ నిర్వీర్యం మల్లి నిర్మల



**నెల్లూరు రూరల్, మే 2, ప్రభాతవార్త** పవన్ కళ్యాణ్‌ని జనసేన పార్టీ నెల్లూరు జిల్లాలో నిర్వీర్యం అయిపోయింది. ప్రజల్లోకి ఏ మొహం పెట్టుకొని వస్తున్నావ్ అంటూ వైసిపి రాష్ట్ర స్పోక్ పర్సన్ మల్లి నిర్మల ప్రశ్నించారు. గురువారం నెల్లూరు మాగుంట లేఔట్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కరోనాతో రెండేళ్ల ప్రజలు విలవిలలాడిపోతే జిల్లా మొహం చూడని చంద్రబాబు నాయుడు, లోకేష్, జనసేన నేత పవన్ కళ్యాణ్, ఎక్కడికి వెళ్లారని ఆమె అడిగారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని జిల్లాలో అడుగుపెడుతున్నారు. చెప్పాలని ఆమె ప్రశ్నించారు. మీరు ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితులు లేదని ఆమె ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెప్తారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు వదిలేసి సొంత ప్రయోజనాల కోసమే కలిసిన మీ కూటమికి ఓటమి తప్పదని ఆమె అన్నారు.

## జేఎస్ రెడ్డి మరణం బాధాకరం

**నెల్లూరు వైద్యం, మే 2, ప్రభాతవార్త** ప్రముఖ పారిశ్రామికవేత్త జక్క శ్రీనివాస్ రెడ్డి మరణం బాధాకరమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. జగదేవిపేటకు చెందిన జేఎస్ రెడ్డితో మా కుటుంబానికి ప్రత్యేక అను బంధం ఉందని, జెఎస్ రెడ్డి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. స్వగ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నెల్లూరు జక్కా సుజాతమ్మ రెడ్‌క్రాస్ కేన్సర్ ఆసుపత్రిని నిర్మించి సేవా గుణాన్ని చాటుకున్న గొప్ప వ్యక్తి జేఎస్ రెడ్డి అన్నారు. నెల్లూరులోనిటౌన్ హాలుపునరుద్ధరణ, చిల్డ్రన్స్‌పార్కు నిర్మాణం తదితరపనులు జెఎస్ రెడ్డికి గుర్తులుగా నిలిచిపోతాయని, జేఎస్‌రెడ్డి ట్రస్టుద్వారా పేదలకు అందించినసేవలు ఎనలేనివి. ఆయనమరణం నెల్లూరుకు తీరనిలోటని జేఎస్‌రెడ్డి ఆత్మకుశాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యంప్రసాదించాలనిభగవంతున్ని ప్రార్థిస్తున్నారని సోమిరెడ్డి ప్రకటనలో తెలియజేసారు.

# విక్రమ్‌తో కలసి ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తా

## ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి



**ఆత్మకూరు, మే2, ప్రభాతవార్త :** సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రతిని ధులుగా ఎంపిగా నన్ను, ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఆశీర్వదించాలని నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి కోరారు. నెల్లూరుజిల్లా ఆత్మకూరు పట్టణ పరిధిలో పలు వార్డుల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టౌన్‌లో ఏ వార్డుకు వెళ్ళిన వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థులకు మహిళలు, యువకులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడుతూ టిడిపిఇ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి తన స్వలాభం కోసం పార్టీలు మారుతున్నాడని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి సిఎం జగన్‌మీద విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కుటిల స్వభావం, నిలకడ లేని ఆయనకు ఆత్మకూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆత్మకూరు అభివృద్ధికి తన దివంగత సోదరుడు మేకపాటి గౌతంరెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా విక్రమ్‌రెడ్డి అనేక కార్యక్రమాలు అమలు చేసి జనాదరణ పొందుతున్నారని కొనియాడారు. ఇందుకోసం ఆయన ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారన్నారు. 20లక్షల రూపాయలతో ఆత్మకూరు, మర్రిపాడు, అనంతసాగరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేశారని, గత ఒకటిన్నర సంవత్సరాల్లో మూడు సార్లు ఎడిఎఫ్ ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాల్లో ప్రసిద్ధ కంపెనీల్లో 6వేల మందికి ఉద్యో గాలు కల్పించడం మంచి పరిణామమన్నారు. గ్రూప్2 ఇతర పోటీ పరిక్షలకు హాజరయ్యే విద్యార్థులకు 4లక్షల విలువైన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారన్నారు. మేకపాటి గౌతంరెడ్డి ఫౌండేషన్ నిధులతో 4.5 కోట్లు ఆత్మకూరు బస్టాండ్‌ను కొత్త హంగులతో ఆధునీకరించారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి , డాక్టర్ శ్రావణ్‌కుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ రెక్కలు విరిచి కిందపడేసేందుకు ప్రజలు సంసిద్ధమయ్యారు !



**కావలి, మే 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక, విధ్వంసం, అవినీతి పాలన సాగిస్తున్న వైసిపి జగన్‌రెడ్డి ఫ్యాన్ రెక్కలు విరిచి కిందపడేసేందుకు ప్రజలు సంసిద్ధమయ్యారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిలు వైసిపిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట నుండి కొత్తసత్రం వరకు జనవాహిని మధ్య ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ప్రజల నుద్దేశించి పలు కూడళ్లలో ఈ నేతలు మాట్లాడారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇది ఎన్నికల ప్రచారం అనిపించడం లేదని విజయోత్సవ ర్యాలీ తలపించినట్లుగా వుందని తెలిపారు. మే 13న జరుగుతున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటేసి వైసిపికి బుద్దిచెప్పేందుకు ప్రజలు సిద్దమయ్యారన్నారు. భారీ జనసందోహం మధ్య ఈ నేతల మాటలు తూటాలాగా పేలడంతో జనం కేరింతలు కొట్టారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన సాగించారన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి, అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందన్నారు. ఈ అరాచక, దోపిడీ ఎమ్మెల్యేను మరోసారి గెలిపిస్తే కావలి నియోజకవర్గంలో ఇక ఏమి మిగలదన్నారు. కావ్య కృష్ణారెడ్డిని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రానున్న తెలుగుదేశం పార్టీ పాలనలో కావలి నియోజకవర్గం కనకపట్నంగా మారుతుందన్నారు. నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పట్ల అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోను పూర్తి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. భారీ గజమాలలతో టిడిపి నేతలను సత్కరించారు. మహిళలు హారతులు ఇచ్చారు. ఇసుకేస్తే రాలనంత జనం తరలిరావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. నలుగురు నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో ఎటు చూసినా జనసందోహమే కనపడింది. ఈ ప్రచారంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, జనసేన నాయకులు తిరుపతిస్వామి, బిజెపి నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, మత్స్యకార కాపులు, మత్స్యకారులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

# రౌడీయిజాన్ని తరిమి కొడతా : ఆదాల ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 2, ప్రభాతవార్త** నియోజకవర్గంలో రౌడీయిజం లేకుండా తరిమికొడతానంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు మాటిచ్చారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే అది బిజేపికి వేసినట్లేనని వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. తెలుగుదేశం, బిజేపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లీం సోదరులకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేయడం ఖాయమని, అంశాన్ని స్వయంగా బిజేపి అగ్ర నాయకులే తెలియజేసిన విషయాన్ని ప్రతి ముస్లిం సోదరులు ఆలోచించాలని ఎవరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ షేక్ సత్తార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటా ఎన్నికల రోడ్ షో కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని గాంధీ నగర్‌లో ఎన్నికల ప్రచార రోడ్ షోకు స్వచ్ఛందంగా తరలివచ్చిన స్థానిక ప్రజలను ఉద్దేశించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి కాబట్టే అన్ని పథకాల నగదును నేరుగా ఎటువంటి మధ్యవర్తి లేకుండా మహిళల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రయోజనం చేకూరిందని, ఆ విషయాలన్నిటిని ఒకసారి కుటుంబ పరంగా కూర్చొని చర్చించుకుని వచ్చే ఎన్నికల్లో మంచి చేసిన, చేయబోయే ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి 29 డివిజన్ వైఎస్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర వైసిపి సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 4 తర్వాత కాకాణి కనుమరుగు : సోమిరెడ్డి



**పొదలకూరు, మే 2, ప్రభాతవవార్త** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కాకాణి గుండెల్లో దడమొదలైందని జూన్ 4 తర్వాత కాకాణి కనుమరుగవుతాడని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరు మండలంలోని పులికల్లు, వెంకటాపురం, ఊసపల్లి, వావింటపర్తి, మొగళ్ళూరు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు కర్పూర హారతులు, శాలువాలు, పూలమాలలతో బీజేపి టిడిపి, జనసేన కూటమికి అడుగడుగునా స్వాగతం పలికారు. ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అభివృద్ధితో సొంత మండల దిశదిశ మారుస్తాడనుకుంటే కేజీఎఫ్ 3గా మార్చిన గోవర్ధన్ రెడ్డి మారారన్నారు. వరదాపురంలో వందల కోట్ల విలువైన వైట్ క్వార్ట్జ్ దోపిడి అడ్డుకునేందుకు సత్యాగ్రహం చేపట్టిన సోమిరెడ్డిపైకి హిజ్రాలను ఉసిగొలిపి కొత్త చరిత్ర సృష్టించాడన్నారు. కండలేరు ఎడమ కాలవ లిఫ్ట్‌కు ఉద్దేశపూర్వకంగా రూ.8 కోట్లు కరెంటు బిల్లు పెండింగ్ పెట్టి ప్రాజెక్టు మూతపడేలా చేశారన్నారు. చిట్టేపల్లి మెగా వాటర్ ప్లాంటును శిథిలావస్థకు చేర్చిందన్నారు. వైసిపి నుంచి టిడిపికి వెల్లువలా చేరికలు జరుగుతున్నాయన్నారు. గురువారం 50 కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారన్నారు. సొంత మండలంలోని ఐదేళ్లుగా కాకాణి చేసిన ఆరాచకాలు, అక్రమాలు సోమిరెడ్డి సమక్షంలో నాయకులు కార్యకర్తలు చెబుతుండటంతో సోమిరెడ్డి విస్తుపోయారు. ఇంతటి కిరాతక నాయకుడిని తాను ఎప్పుడు చూడలేదని రాబోవు రోజుల్లో కూడా చూడబోనన్నారు. కాకాణి సొంత మండలం నుండే తన జైత్ర యాత్ర ప్రారంభమవుతుందని సోమిరెడ్డి అన్నారు. ప్రజల ఆశీస్సులతో తాను అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నట్లు, ఎన్డీఏ కూటమికి ఓట్లు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచీరు మస్తాన్ బాబు, పులిపాటి వెంకటరత్నం నాయుడు, నెట్టెం పెంచలయ్య, నల్లగట్ల వెంకటేశ్వర్లు, మల్లిశెట్టి మనోహర్, నువ్వుల వెంకట్, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి, జమీర్ ఖాదర్ భాషా, పర్చురు దశయ్య గౌడ్, నక్కల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ది కావాలా..రౌడీయజం కావాలా మీరే తెలుసుకోండి ఆదాల హిమబిందు



**నెల్లూరు రూరల్, మే 2, ప్రభాతవార్త:** అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే మా నాన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి కావాలా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రౌడీయిజం చేసే శ్రీధర్ రెడ్డి కావాలో మీరే తెలుసుకోండి అంటూ ఆదాల హిమబిందు పిలుపునిచ్చారు. 27వ డవిజన్లో నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సన్నపరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులతో కలిసి వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మద్దతుగా ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వహించారు. ఒక వ్యక్తి అందుబాటులో లేకపోతే ఇంత పెద్ద స్థాయిలో అభివృద్ధి జరిగి ఉండేదా అని ఆదాల హిమబిందు సూటిగా ప్రశ్నించారు. అల్లూరు సర్వేపల్లి శాసనసభ్యులుగా నెల్లూరు ఎంపీగా, నెల్లూరు రూరల్ ఇంచార్జిగా ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మన కళ్ళ ఎదుట నేటికీ కనిపిస్తున్నాయని, రాజకీయ స్వార్ధంతో పనికిమాలిన ఆరోపణ చేస్తున్న వ్యక్తులకు ఇటువంటి అభివృద్ధి కనపడలేదా అంటూ తనదైన శైలిలో అవాస్తవ ఆరోపణలు చేస్తున్న వ్యక్తులను ఆదాల హిమబిందు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజల్ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాల లబ్ది చేకూరిందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కేవలం 9 నెల్లలోనే రూ.150 కోట్లకు ఐబడి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వైయస్సార్సీపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని మనందరం గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలకు ఆదాల హిమబిందు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో జిల్లాతో పాటు నెల్లూరు రూరల్ నియోజకవర్గం అన్ని విధాల సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి గార్లను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశ నిర్దేశంలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ఆదాల హిమబిందుకు స్థానిక వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీసునంద, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, 27వ డవిజన్ వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి,మే2,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని వీరారెడ్డిపల్లె గ్రామంలో ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయం కొరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలమీద ఆయన విడుదల చేసిన మ్యానిఫెస్టో మీద ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని,ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటిరాజగోపాల్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి,మన్నెంవెంకటమ్మ,కరెంట్ ఓబుల్‌రెడ్డి,మన్నేటి చిన్నబాలిరెడ్డి,బాల ఓబుల్‌రెడ్డి,నరేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనుబోలుకు చెందిన 48 కుటుంబాలు టిడిపిలో చేరిక



**నెల్లూరు వైద్యం, మే 2, ప్రభాతవార్త:** సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం మనుబోలు గ్రామానికి చెందిన 48 కుటుంబాలు టిడిపిలో చేరాయి. గురువారం నగరంలోని వేదయ్యపాలెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తనయుడు సోమిరెడ్డి రాజగోపాల్ ఒరెడ్డి సమక్షంలో వైసిపిని వీడి టిడిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వైసిపికి ఓటు వేసి పొరపాటు చేశామని మరోసారి ఆ పొరపాటు జరగకుండా మే 13న జరిగే ఎన్నికల్లో సోమిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో సాని వెంకటరమణయ్య, ధనుంజయ, ప్రసాద్, గంజి సురేష్ ఆధ్వర్యంలో చేరిన వారిలో గుండుపోగు రమణయ్య, పాదర్తి వెంకటేష్, కసుమూరు రమణయ్య, మాతంగి పెంచలయ్య, రమణయ్య, ఈపూరు లింగయ్య, కసుమూరు మధు, పోలయ్య, నక్కినబోయి రమేష్, బల్లవోలు రఘురామ్, మెత్తాళ్ల బ్రహ్మయ్య, బూదూరు శ్రీను, కుంచం సుబ్బారామయ్య తదితరులు ఉన్నారు.

## త్వరలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం మళ్లీ రాబోతుంది నేహారెడ్డి



**నెల్లూరు రూరల్, మే 2, ప్రభాతవార్త :** త్వరలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం మళ్లీ రాబోతుంది. వాలంటీర్ల మీ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తారు. ఎవరూ అధైర్యపడవద్దని వైసిపి యువనేత పార్టీ నెల్లూరు లోక్ సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 9వ డివిజన్‌లో పార్టీ డివిజన్ ఇన్చార్జి వంగాల శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ముఖ్య నేతలతో కలిసి గురువారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో ప్రతులు అందిస్తూ అందులోని అంశాలను ప్రజలకు వివరించారు. నెల్లూరు అభివృద్ధికి తన తండ్రి విజయసాయిరెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తారని, మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్‌ను ఎంపిగా తన తండ్రి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతూ హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నేత ఈదల దనూజ రెడ్డి, పార్టీ నేతలు సాదా సురేష్, బల్లారి అనిల్, నాగవరపు ఉమా, రామిరెడ్డి, అద్దంకి జగన్, మద్రి శ్రీధర్, తాళ్ళ శ్రీనివాసులు రెడ్డి, మిరియం వెంకటేష్, చిందే పెద్ద మాల్యాద్రి, బ్రహ్మయ్య, కొండారు బాలాజీ, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, పార్టీ మహిళా నేతలు కర్తంజ్యోతి, మాధవి వర్మ, బెందాళం, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మోడి,చేజర్ల ఆధ్వర్యంలో వైసీపీ ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి,మే2,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని అప్పసముద్రం గ్రామంలో కావలి నియోజకవర్గ వైసీపీ అదనపు పరిశీలకులు చేజర్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి విజయంకోసం అప్పసముద్రం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు వారు తెలిపారు.ప్రజలకు కరపత్రాలను అందించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గూర్చి వివరించామని,ప్రజల స్పందన చూస్తుంటే ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీ భారీ మెజార్టీతో గెలుపొందుతుందన్నారు.రాబోయే రోజుల్లో మేకపాటిరాజగోపాల్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని వైయస్ ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని,మరళా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు పెన్షన్ కష్టాలు తీరుతాయని,ప్రతి వర్గానికి చెందిన ప్రజలు సుపరిపాలన అందుకుంటారన్నారు.చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో జిమ్మిక్కుల మాయాజాలమని,అధికార దాహంతో అబద్దాలు మాట్లాడుతున్నారని,తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ప్రజలకు అందించాలంటే 12లక్షల కోట్లు బడ్జెట్ అవసరమని,అది ఒక రాష్ట్ర స్థూల ఆదాయానికి ఎన్నోరెట్లు ఎక్కువని,సాధ్యంకాని హామీలు ఇవ్వడం చంద్రబాబుకు అలవాటే అన్నారు.ప్రజలు అబద్దాలను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జడ్పీటీసీ సభ్యులు మోడి రామాంజనేయులు,బి.శ్రీనుయాదవ్,ఉప్పుటూరి హరి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మ్యానిఫెస్టోతో ప్రజలకు రక్ష

**వరికుంటపాడు,మే2,ప్రభాతవార్త :** తెలుగుదేశం,బిజేపి,జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలకు రక్షణలాంటిది అని టిడిపి మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు అన్నారు.గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయం వద్ద టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించారన్నారు.సూపర్ సిక్స్ పథకాలు,విద్య ,వైద్యం, రైతన్నలకు ,యువత అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ మేనిఫెస్టోను రూపొందించారని కొనియాడారు.త్వరలో జగరనున్న ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్‌ను,ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్,నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు దేవా ప్రసన్న,మండల నేతలు అంద్రా బాల గురవారెడ్డి,కామేపల్లి వెంకట రత్నం,చంద్రా వెంకయ్య,పోకా మహేష్,నాదెండ్ల రాజేంద్ర,కామేపల్లి శ్రీనివాసులు,మానం కొండలరావు,మాదవ,లోకసాని రవికుమార్,వెంకటరత్నం,వెంగళరావు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి నాలుగు గ్రామాల్లో ప్రచారం

మనుబోలు, మే 2, ప్రభాతవార్త : ఎన్నికల తేది దగ్గర పడటంతో సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రచారం ఊపందుకుంది. రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అప్‌టూ డేట్ ప్రచారంలో మంచి దూకుడు మీద ఉన్నారు. ఇప్పటికే మనుబోలు మండలంలో అన్ని గ్రామాల్లో ప్రచారం ముగింపు దశకు వచ్చింది. ఈ ప్రయత్నంలో శుక్రవారం ఉదయం పిడూరుపాలెం, బద్దెవోలు, మధ్యాహ్నం అక్కంపేట, మడమనూరు గ్రామాల్లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రచారం చేస్తారని మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## శివయ్య ఆశీస్సులతో వైసిపి అఖండ విజయం



**వింజమూరు,మే2,ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో శివయ్య ఆశీస్సులతో వైఎస్ఆర్‌సిపి అఖండ విజయం సాధించాలని ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సతీమణి మేకపాటి శ్రీదేవి ప్రార్థించారు. గురువారం శివాలయంలో మాజీ సర్పంచ్ గణపం సుజాతమ్మతో కలసి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం టీచర్స్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగనన్న ఎన్నికల హామీ పత్రాలను అందిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 5సంవత్సరాల్లో సిఎం జగన్మోహన్‌రెడ్డి అ ందించిన సంక్షేమ ఫలాలతో ప్రజలు నేడు నిలదొక్కున్నారన్నారు. జగనన్న పేదలకోసమే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారికి పక్కాగా పథకాలు అందేలా చేశారన్నారు. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా తెలుగుదేశంపార్టీ, బిజెపి, జనసేన కూటమిగా వస్తూ అలివిగాని ఎన్నికల హామీలను ప్రజలకు వివరిస్తూ మరో దపా ప్రజలను మోసం చేసేందుకు తెలుగుదేశంపార్టీ ప్రయత్నిస్తుందన్నారు. బాబు మోసాలకు ప్రజలు 2019లోనే గుణపాఠం చెప్పి పార్టీని చిత్తు చిత్తుగా ఓడించారన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలన్నా, ఉదయగిరి అభివృద్ధిపథంలో నడవాలన్నా వైసిపికే సాధ్యమన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి, ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆనంగిరమణయ్య, గణపం రమేష్‌రెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కె.కృష్ణారెడ్డి, సూరం అయ్యపురెడ్డి, ఆనంగి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించి ఓటు వేయాలి



**వింజమూరు, మే2,ప్రభాతవార్త :** రాష్ట్ర ఉద్యోగులు ఈనెల 5న పోస్టల్ బ్యాలెట్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని ఎపి ఎన్‌జిఓస్ సంఘ వింజమూరు తాలూకా అధ్యక్షుడు వెలుగోటి మధు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ 12వ ఉద్యోగ వేతన సవరణ చట్టాన్ని అమలు చేయాలని, ఐఆర్‌ను ఇవ్వాలని, సరెండర్ లీవ్‌ను బకాయిలను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను ఇవ్వాలని, ఇహెచ్‌ఎస్ ద్వారా అన్ని రకాల వైద్య సేవలు ఉద్యోగులకు వర్తించేలా మెరుగైన ఆసుపత్రుల్లో ఈపథకం అమలు చేయాలన్నారు. గ్రామ, వార్డు , సచివాలయ సిబ్బంది ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని , ప్రభుత్వ ఉద్యోగులపై మానసిక వత్తిడిని తగ్గించాలని , సెలవు దినాల్లో పనిచేయించరాదని, పాన్‌ఖాతకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల కోసం పాటుపడిన వారిని ఎన్నుకోవాల్సినఅవసరం ఎంతైనా ఉందన్నారు.

## దుత్తలూరు బీసీ కాలనీలో వైసీపీ నుండి టిడిపిలో చేరికలు



**దుత్తలూరు,మే2,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో దుత్తలూరు పంచాయతీ బీసీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి,ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా సూపర్ 6పథకాలను గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీ జరిగే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌ని,ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తమ పవిత్రమైన ఓట్లను సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటువేసి టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.టిడిపిలో భారీ చేరికలు.మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు సింగవరపు వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో దుత్తలూరు పంచాయతీలో భారీగా వైసీపీ నుండి టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారికి సమూచిత స్థానం కల్పిస్థామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమంచర్లలో తెలుగుదేశం పార్టీ ఖాళీ



**నెల్లూరు రూరల్,మే 02,ప్రభాతవార్త:** ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ నెల్లూరు రూరల్ లో తెలుగుదేశం పార్టీ ఒక్కొక్క గ్రామంలో ఖాళీ అవుతుంది.రాజకీయాల్లో అపరచాణిక్యుడుగా పేరుపొందిన వివాదరహితులు,అజాతశత్రువు వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వేస్తున్న వ్యూహాలలో చిక్కుకుని రూరల్ తెలుగుదేశం పార్టీ గిలగిల కొట్టుకుంటుంది.బుధవారం రాత్రి సౌత్ మోపూరు గ్రామంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మనవరపు శివయ్య ఆయన మిత్రబృందం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన షాక్ నుండి తెలుగుదేశం పార్టీకి కోలుకోక ముందే ఆమంచర్ల గ్రామంలో మరో బిగ్ షాక్ కొట్టింది.ఆ గ్రామం నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 33 డివిజన్లో సీనియర్ టిడిపి నాయకులు శ్రీహరి నాయుడు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు జై కొట్టారు.వరుస షాక్ మీద షాక్ లతో రూరల్ తెలుగుదేశం పార్టీ దిక్కు తోచని స్థితిలో ఉంది.వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలన్న దెబ్బ అంటే ఏమిటో రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇప్పుడిప్పుడే రుచి తెలుస్తుంది.గురువారం ఉదయం ఆమంచర్ల గ్రామం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీని వీడి స్వచ్ఛందంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఒకరిద్దరూ నమ్మకద్రోహులు స్వార్థం చూసుకొని పార్టీకి ద్రోహం చేస్తే ఆ గ్రామ అభివృద్దిని ఆకింక్షించి స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఆమంచర్ల గ్రామం నుండి కొమ్మి శివాజి నాయుడు,గాలి అశోక్ నాయుడు,చింత సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మలినేని కృష్ణమ నాయుడు,గడపర్తి సుబ్బరామయ్య నాయుడు,నంబూరి శ్రీనివాసులు నాయుడు,మన్నెం చెంచు రామయ్య నాయుడు,బాసం కిషోర్ నాయుడు,రుద్రపాటి రామయ్య నాయుడు తదితరులు వారి మిత్రబృందంతో కలిసి 40 కుటుంబాల వారు సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీతో ఉన్న అనుబంధానికి బై బై చెప్పి నెల్లూరు రూరల్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నిలిచి స్వచ్ఛందంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.మనస్ఫూర్తిగాఅభినందిస్తున్న వారందరికీ వైయస్సార్సీపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి,నాయకులు డేగ గంగాధర్,కాటా హరినాథ్ రెడ్డి,వేమిరెడ్డి హరి శివారెడ్డి ఆమంచర్ల గ్రామ వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ రోజు కారోజు ఖర్చుల వివరాలు ఇవ్వాలి

**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు తాము ఖర్చు పెడుతున్న వివరాలు ఏరోజు కారోజు కానీ మూడు రోజులకు కానీ అందజేసేలా తగు చొరవ తీసుకోవాలని అన్నారు. కోవూరు ఆర్‌వో కార్యాలయంలో గురువారం ఆయన పోటీలో ఉన్న అభ్యర్థులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి వారు నామినేషన్‌కు ముందు నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ఖాతా ద్వారానే ఖర్చుల వివరాలు చేయాలన్నారు. వీటికి సంబంధించి సమాచారాన్ని ఆర్‌వో కార్యాలయంలో అందజేసేలా దృష్టి పెట్టాలన్నారు. దీనికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు అభ్యర్థులు నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ పలు విషయాలపై పోటీలో ఉన్న భ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యమ్రంలో బరిలో ఉన్న అభ్యర్థులు చీఫ్ ఏజెంట్లతో పాటు ఖర్చుల నోడల్ అధికారి, విడవలూరు తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవీఎం నోడల్ అధికారి, ఇందుకూరుపేట తహసీల్దార్ రమేష్, ఏఈఆర్‌వో, కోవూరు తహసీల్దార్ విజయశ్రీ ఉన్నారు.

## టీబీ పై వైద్యులతో సమావేశం



**పొదలకూరు, మే 2, ప్రభాతవార్త :** పొదలకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డిస్టిక్ లెప్రసి ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి ఆధ్వర్యంలో వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్టిక్ లెప్రసి ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్ డాక్టర్ ఖాదరవల్లి మాట్లాడుతూ టీబీ పై టీబీ చికిత్స పై అడల్ట్ బీసీసీ వ్యాక్సినేషన్ పై వివరించారు. అనంతరం టీబి యూనిట్‌ను, డిఎంసిని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా ల్యాబ్ టెక్నిషియన్‌లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌకిచర్ల గ్రామానికి చెందిన యువత టిడిపిలో చేరిక



**నెల్లూరు వైద్యం, మే 2, ప్రభాతవార్త :** విడవలూరు, చౌకచర్ల గ్రామానికి చెందిన 25 మంది నూతనంగా ఓటర్లుగా గుర్తింపు పొందిన యువకులు, విడవలూరు మండలం ఎంపిటిసి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపిలో చేరిన చందు, నవీన్, నాగేంద్ర, వెంకటరమణయ్య తదితరులకు ప్రశాంతి, వారికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జిల్లా అధికారులు దృశ్యం



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న కె. ఉమాదేవి, భారతీదేవిలను గురువారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు, ఉప విద్యాశాఖ అధికారి ప్రసన్నలక్ష్మి చేతుల మీదుగా శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏఎంవో సుధీర్‌బాబు, మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవికరాణి, గీతామాధురి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నేటి నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 133 మంది ఓటర్లను వారి గృహంలోనే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,4,5 తేదీల్లో ఈ హోమ్ ఓటింగ్ ప్రక్రియ ఐదు మండలాల్లో జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి ఒక బృందాన్ని అందులో డిప్యూటీ తహసీల్దార్, ఒక సీనియర్ అసిస్టెంట్, ఇరువురు పోలీసులు , సంబంధిత బీఎల్‌వో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈఓటింగ్ ప్రక్రియ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. సంబంధిత పార్టీల అభ్యర్థులు గానీ వారికి సంబంధించిన చీఫ్ ఏజెంట్లు కానీ పరిశీలించుకోవచ్చన్నారు. ఈ ప్రక్రియ అంతా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## గిరిజన కుటుంబానికి ఆర్థిక సాయం




**రామిరెడ్డిపల్లి(రాపూరు),మే2ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని రామిరెడ్డి పల్లి గ్రామంలో గిరిజన మహిళ భూపతి రమణమ్మ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. గిరిజన మహిళ ఇటీవల వడదెబ్బకు మృతి చెందడంతో వారి కుటుంబానికి అండగా వుండేందుకు రూ.5 వేల ఆర్థిక సాహాయాన్ని మండల జెసిఎస్ ఇన్‌చార్జ్ దందోలునారాయణ రెడ్డి, బోమ్మిరెడ్డి వెంకటరమణా రెడ్డి, కోత్తపు అంకయ్య యాదవ్ తదితరులు మృతి చెందిన మహిళకర్మ ఖర్చుల నిమిత్తం ఈ మొత్తాని వారి కుటుంభసభ్యులకు ఆందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలుమట్టేం మునేంద్ర యాదవ్,మట్టేం మునిప్రసాద్ యాదవ్, మట్టేం మునిచంద్ర యాదవ్, పాడి వెంకటేశ్వర్లు యాదవ్,మతకాల అంకయ్య యాదవ్ తదితరులున్నారు.

## కోటూరుపాడులో 150 నిమ్మచెట్ల నరికివేత

**కోటూరుపాడు (రాపూరు), మే 2 ప్రభాతవార్త :** సిద్ధవరం పంచాయితీ పరిధిలోని కోటూరుపాడు గ్రామంలో మతకాల నరసయ్య అనే రైతుకు చెందిన తోటలో సుమారు 150 నిమ్మచెట్లను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి నరికివేసినట్లు భాధిత రైతు గురువారం రాపూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.సుమారుగా 30 సంవత్సరాలుగా తన అధినంలో వున్న సుమారు 2.60 ఎకరాల భూమిలో తాను గత ఏడాది వరకు వేరుశనగ,వరి సాగు చేసుకోని జీవనం సాగించేవడినని తనకు వయస్సు పైబడటంతో గత ఏడాది ఈ పోలంలో 150 నిమ్మచెట్లను వేసి సాగు చేస్తున్నట్లు తెలిపారు.అయితేఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన పోలంలో సాగులో వున్న నిమ్మచెట్లను నరికివేశారన్నారు. తనకు జీవనాధారంగా వుంటుందని పెంచుతున్న నిమ్మచెట్లను నరికివేసిన వారిని గుర్తించి తనకు న్యాయం చేయాలని భాదిత రైతు ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి,మే2,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని వీరారెడ్డిపల్లె గ్రామంలో ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయం కొరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలమీద ఆయన విడుదల చేసిన మ్యానిఫెస్టో మీద ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని,ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి,మన్నెం వెంకటమ్మ,కరెంట్ ఓబుల్‌రెడ్డి,మన్నేటి చిన్నబాలిరెడ్డి,బాల ఓబుల్‌రెడ్డి,నరేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేకపాటి రాజగోపాల్ రెడ్డి రాక

**వరికుంటపాడు,మే2,ప్రభాతవార్త :** రాజన్న విజయసంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలో ఉదయగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పర్యటించనున్నారనీ మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు తెలిపారు.ఈ యాత్రలో భాగంగా మండల పరిధిలోని తోటలచెరువుపల్లి,పెద్దిరెడ్డిపల్లి,ధర్మవరం,కొండాయపాళెం,కృష్ణంరాజుపల్లి,విరువూరు,పాపన్నగారిపల్లి,గొల్లపల్లి,యర్రంరెడ్డిపల్లి,ఇస్కపల్లి,నల్లబోతులవారిపల్లి గ్రామాల్లో జరుగుతుందని తెలిపారు.కాబట్టి మండలంలోని వైకాపా నేతలు,కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు కోరారు.

## వ్యాపారస్తులు అభ్యున్నతికి కృషి చేస్తా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి మే 2 ప్రభాతవార్త** వ్యాపారస్తుల అభ్యున్నతికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హామి ఇచ్చారు.బుచ్చిరెడ్డిపాళెంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో వ్యాపారస్తులు, ఆర్యవైశ్యులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతు వ్యాపారస్తులు గత ప్రభుత్వం హయాంలో అనేక ఇబ్బందులు పడ్డారు. ఇకపై వ్యాపారస్తులకు ఇబ్బందులు ఉండవని అన్నారు.షాడో ఎమ్మెల్యేలు ఉండరని ఆమె పేర్కున్నారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మెల్యే అయితే కోవూరు నియోజకర్గం ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. వ్యాపారస్తుల సమస్యలన్ని న్యాయ బద్ధంగా పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. అనంతరం రాష్ట్ర వాణిజ్యవిభాగం అద్యక్షులు దుండి రాకేష్ మాట్లాడుతు ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ప్రశాంతిరెడ్డిని కోరారు తప్పకుండా చేస్తానని ఆమె హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు,వ్యాపారస్తులు ఆమె శాలువాలతో,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు ఎం.వి శేషయ్య, తిరివీధి రాధాకృష్ణయ్య, భువనేశ్వరం మురళీకృష్ణా,ఇమ్మడి శెట్టి గోవిందయ్య,దుగ్గిశెట్టి హరినాద్, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, బండారు వేణుగోపాల్,సివిఆర్, బిజెపినాయకులు దర్శిబాలు, బిజెపి సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య,ఎంఆర్ఎప్ మాల్యాద్రి, ఇనుగూరు సునీల్,తెల్లనాకులు ఆదెయ్య,తెల్లనాకుల రమణయ్య, దర్శి సత్యనారాయణ, పలువురు ఆర్యవైశ్య లు, వ్యాపారస్తులు పాల్గోన్నారు.

## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం



**బుచ్చి మే 2 ప్రభాతవార్త** ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఉమ్మడి టిడిపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనయుడు వేమిరెడ్డి అర్జున్‌రెడ్డి పేర్కున్నారు. టిడిపినాయకులు వింజం రామానాయుడు నేతృత్వంలో నిర్వహించిన బాబుషూరిటి,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో వారు మాట్లాడుతు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పధకాలు అద్భుతమైనవని అన్నారు. మహిళలు ఉచితంగా ఆర్టీసి బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, 4 వేలు పెన్షన్, ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమందికి అమ్మబడి ఉచితం తదితర పధకాలు అద్భుతమైన వని అన్నారు.ప్రజలందరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వింజం మహేష్‌నాయుడు,నవీన్ టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## బ్రాహ్మణుల అభ్యున్నతికి బాబు మేనిఫెస్టో దోహదం



నెల్లూరు వైద్యం, మే 2, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో బ్రాహ్మణుల అభ్యున్నతికి దోహదపడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తడకపల్లి సుధారాణి తెలిపారు. గురువారం నగరంలోని బాలాజీ నగర్‌లో సుధారాణి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షమమే ధ్యేయంగా టిడిపి తన మేనిపెస్టోలో పలు హామీలు పొందుపరిచారని, వాటి అమలుతో బ్రాహ్మణ సమాజంలో పేదరికాన్ని నిర్మూలించవచ్చు అన్నారు. బ్రాహ్మణులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధికారంలోకి రాగానే హిందూ దేవాలయాల ఆస్తులు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డ్ ఏర్పాటు నిర్ణయం హర్షదాయకం అన్నారు. ప్రైవేట్ దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీస వేతనం ఉండేలా చట్టం చేస్తామని చెప్పారు. దేవాలయాల వార్షిక ఆదాయం 50 వేల పై బడి ఉన్న ఆలయాలలో అర్చకులకు కనీస వేతనం 15 వేల రూపాయలకు, వార్షిక ఆదాయం 50 వేల లోపు ఉన్న దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు ధూప దీప నైవేద్యం కింద పదివేలకు పెంచుతమన్నారు. వైదిక ఆగమ సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిని ఇస్తాం అనడం గర్వనీయం అన్నారు. తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకు మూల ఆధారాలైన వెయ్యి కాళ్ళ మండపం వంటి చారిత్రాత్మక కట్టడాల పునరుద్ధరణ చేపడతామన్నారు. దేవాలయాలకు రక్షణ కల్పించడమే కాకుండా వైసిపి హయాంలో హిందూ దేవాలయాలపై దాడులు చేసిన ఏ ఒక్కరిని వదిలి పెట్టే ప్రసక్తి లేదన్నారు. పురోహితులను, వంటబ్రాహ్మణులను కుల వృత్తిగా గుర్తించి గౌరవిస్తామన్నారు. ఆలయాల్లో జరిగే కార్యక్రమాల్లో సంప్రదాయ బద్ధంగా ఉంటాయన్నారు. బ్రాహ్మణలకు అపరకర్మలు చేసుకోవడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక బ్రాహ్మణ భవనం కట్టించి ఇస్తామన్నారు. బ్రాహ్మణ రచ్చబండలో లోకేష్ బాబు ఇచ్చిన హామీనీ మేనిఫెస్టోలో పొందుపరిచి వేద విద్య చదివిన విద్యార్థులకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెలా 3000 ఇస్తామని చెప్పడం చాలా ఆశాదాయకమని, బ్రాహ్మణ సంక్షేమం దీని ద్వారానే సాధ్యమని చంద్రబాబు నాయుడు చెప్పడాన్ని బ్రాహ్మణ సంఘాలు చాలా హర్షించాయి.

## భారీ మెజారిటీతో కాకాణి గెలిపించాలి



పొదలకూరు, మే 2, ప్రభాతవార్త ఎన్నికల ప్రచారంలో భాగంగా పొదలకూరు పట్టణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత విచ్చేసారు. ఆమె రాకకు మండల వైసిపి క్యాడర్ మొత్తం స్వాగతం పలికి బాణసంచా కాల్చి భారీ పూలమాలలతో శాలువాలు కప్పి సన్మానించారు. పట్టణంలోని సంగం రోడ్డు కూడలి వద్ద తన తాత అయిన కాకాణి రమణారెడ్డి విగ్రహం వద్ద పూల మాలలు సమర్పించి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాన రహదారి మొత్తం వైసిపి నాయకులు, కార్యకర్తలు, కాకాణి అభిమానులతో పోటెత్తింది. రహదారి ఇరువైపుల వద్ద ఉన్న దుకాణాలు, ఇంటింటా వెళ్ళి కరపత్రాలు పంచి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత మండలం అయిన పొదలకూరు కాకాణికి సొంత కుటుంబ సభ్యులని ఈ ప్రాంతం ప్రజల అవసరాలు అభివృద్ధి కోసం అనుక్షణం పాటుపడ్డాడని సర్వేపల్లి నియోజకవర్గం మొత్తాన్ని తన కుటుంబంగా మలుచుకుని ప్రతి రోజూ ప్రజలతో మమేకమై వారి సంక్షేమం అభివృద్ధి కోసం పరితపించారని గతంలో కాకాణిని ఆదరించి అభిమానించినట్లు ప్రస్తుతం మంత్రిగా ఆయన చేసిన అభివృద్ధిని తీర్చిన ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మండలం మొత్తంలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుడదని అందరూ సమన్వయంగా ఓటింగ్ ప్రక్రియకు సహకరించాలని భారీ మెజారిటీతో కాకాణి గెలుపొందాలని ఆమె ఆకాంక్షించారు. పూజిత ఎన్నికల ప్రచారానికి మహిళలు భారీ ఎత్తున హాజరై మంగళహారతులు పలికి ఆమెతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అగ్ర నాయకులు గోగినేని గోపాల్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, స్వర్ణశేఖర్, ఆకులూరు హేమంత్, మహిళా ప్రజాప్రతినిధులు, అభిమానులు, వైసిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టిడిపిలో చేరికలు



వెంకటాచలం మే 2 ప్రభాతవార్త వైసిపి నుంచి సోమిరెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు.తిక్కవరప్పాడు,వెంకటాచలం గ్రామాలకు చెందిన గెంటా బాబు తదితరులు సోమిరెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి సోమిరెడ్డి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అందరు కలిసి కట్టుగా 13న జరిగే ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

## పేదల పెన్షన్ అడ్డుకున్న ఘనుడు చంద్రబాబు నాయుడు



**వెంకటాచలం మే 2 ప్రభాతవార్త** పేదవాడికి ఇంటికి పెన్షన్ నడిపించించిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అయితే,పేదవాడి పెన్షన్ అడ్డుకోని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిలుపదల చేసిన నాయకుడు చంద్రబాబు నాయదుని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు.మండల పరిధిలోని చెముడుగుంట,బురాన్‌పుర్ గ్రామంలో గురువారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం అయన మాట్లడుతూ ఎన్నికల సమయంలో లేనిపోని హమీలు ఇచ్చిన ప్రజలను మోసం చేసే చరిత్ర చంద్రబాబుకే దక్కిందన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి హమీలను పూర్తి చేసి ప్రజలు వద్దకు దేర్యంగా ఓటు అడుగుతున్నామన్నారు.రాష్ట్రంలో అబివృద్ధి సంక్షేమా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.సోమిరెడ్డి రైస్ మిల్లలు వద్ద ముడుపులు తీఉకొని రైతులను నడ్డి విరిచిన ఘనడు సోమిరెడ్డిని తీవ్ర స్థాయిలో విమర్శించారు.బురాన్‌పుర్,చెముడుగుంటలో పూర్తి స్ధాయిలో మౌళిక వసతులు పూర్తి చేశామన్నారు.13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.బురాన్‌పుర్‌లో రాచాల రవికుమార్ యాదవ్ ఆద్వర్యంలో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.చెముడుగుంటలో కేన్‌తో గజమాలను వేసి కాకాణి ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రములో ఉప ఎంపిపి కనుపూరు కోదండరా మిరెడ్డి, జిల్లా వైసిపి ఉపాద్యాక్షులు మండల వెంకటశేషయ్య,కృష్టారెడ్డి,రమేస్,సూరి మదన్,తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఎల్‌సి రమణారెడ్డి



**వింజమూరు,మే2,ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వింజమూరుకు చెందిన ఎల్‌సి రమణారెడ్డినియమితులయ్యారు. ఎల్‌సి రమణారెడ్డి గతంలో విద్యాశాఖలో జిల్లాస్థాయి ఉద్యోగిగా పనిచేస్తూ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇటీవల జరిగిన తూర్పురాయలసీమ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో అపజయంపాలయ్యారు. అయినా పార్టీకి సైనికుడిగా పనిచేస్తున్న ఎల్‌సి రమణారెడ్డిని పార్టీ గుర్తించి టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీ గెలుపుకోసం అహర్నిశలు పనిచేస్తానని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను గెలిపించుకునేందుకు తన శాయశక్తులా పనిచేస్తానన్నారు.

## టిడిపితోనే సంక్షేమం,అభివృద్ధి



**బుచ్చి మే 2 ప్రభాతవార్త** టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమం,అభివృద్ధి రెండు జరుగుతాయని కోవూరు నియోజకవర్గం టిడిపి,బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్ది వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వివరించారు. దామరముడుగు,పల్లిపాళెం,ఆర్ఆర్ నగర్‌లో జరిగిన రోడ్డుషోలోఆమె మాట్లాడుతు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పధకాలు అద్బుతమైనవని కొనియాడారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్లు ఉచితం, ఎంతమంది బిడ్డలు ఉంటే అందరికి అమ్మఒడి వస్తుందని ఆమె తెలిపారు. ప్రజలందరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా దామరమడుగు టిడిపినా యకులు ఆమెకు బ్రహ్మరధం పట్టారు.ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిది పోలంరెడ్డి దినే ష్‌రెడ్డి, టిడిపినాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి,బత్తల హరికృష్ణా, భువనేశ్వర ము రళీకృష్ణా ,బిజెపి నాయకులు గండి రఘురామయ్య,దారమడుగు టిడిపినాయకులు మహేష్,అహ్మ ద్‌భా షా,విష్ణు, గౌస్‌భాయి,మలంకుషా, రమణయ్య,వెంకటాద్రి, మోహన్,జబివుల్లా తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వంటేరు పిలుపుతో మత్స్యకార నేతలు టిడిపిలో చేరిక



**కావలి, మే 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం పెదపట్టపుపాళెంలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిల సమక్షంలో మత్స్యకార నేతలు గురువారం టిడిపిలో చేరారు. వంటేరు అనుచ రవర్గం పామంజి తిరుపతి, గంగనగారి రాము, వాయిల తిరుపతి,మరో పది మంది మత్స్యకార ముఖ్య నేతలు టిడిపిలో చేరారు. వారికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డిలు టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మత్స్యకార ముఖ్యనేత పామంజి తిరుపతి మాట్లాడుతూ టిడిపి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే టిడిపి అభ్యర్థుల విజయం ఖరారైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన జడ్జికి స్వాగతం పలికిన మాజీ ఎజిపి పోట్లూరి



**కావలి, మే 2 ప్రభాతవార్త** కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు జడ్జిగా కొత్తగా నియమితులైన ఇ.సుధాకర్‌రావు బాధ్యతలు స్వీకరించారు. కావలి గ్రామ దేవత శ్రీ కలుగోళ శాంభవి ఆలయం, రామమూర్తిపేటలోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం న్యాయమూర్తి ఇ.సుధాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి షిర్డీ సాయిబాబా ఆలయంలో మాజీ ఎజిపి, కావలి సీనియర్ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు న్యాయమూర్తికి స్వాగతం పలుకుతూ పూలబొకె అందజేశారు. దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. షిర్డీ సాయిబాబా ఆలయం నిర్వాహకులు తంగుటూరి శివప్రసాద్, ఇందిరమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోట్లూరి మాట్లాడారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన న్యాయమూర్తి ఇ.సుధాకర్‌రావుకు మంచి శుభాలు జరగాలని, మంచిమంచి తీర్పులు ఇచ్చి ప్రత్యేకతను చాటిచెప్పాలని ప్రజలకు న్యాయసేవలు అందించాలని కోరారు.

## పలు గ్రామాల్లో కాకర్ల సురేష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి,మే2,ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని అప్పసముద్రం, వడ్లమూడిపల్లి,సున్నంవారిచింతల ,తిరుమలాపురం,వెంగల్‌రావున గర్,గుడినెరవ ,గండిపాలెం గ్రామాల్లో తెలుగుదేశం, జనసే న,బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విస్తృత పర్యటన నిర్వహించారు.ఈ కార్యక్ర మం లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఆయన ప్రజలతో మమేకమై ఎంపీ వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డిని,శాసనసభ అభ్యర్థి కాకర్ల సురేష్ అనే నన్ను సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలి పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు,మహిళల హారతులు,బాణాసంచాలతో ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు కాకర్ల సురేష్‌ను గెలిపించుకుంటామని ఆయనకు తెలిపారు.అడుగడుగునా ప్రజల నీరాజనాలు అందుకున్న కాకర్ల సురేష్ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు చూస్తుంటే ఉదయగిరి మండలంలో టిడిపికి భారీ మెజార్టీతో ఖచ్చితంగా గెలుస్తుం దన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ,చింతనబోయిన బయన్న యాదవ్,మాజీ ఎంపీటీసీ జమ్మలమడుగు రమేష్,జల్సా యాదవ్,చింతనబోయిన శివకృష్ణ తదితరులను ఈ సందర్భంగా కాకర్ల సురేష్ అభినందించారు.కాకర్ల సురేష్‌పై ఉన్న అభిమానంతో ఎండను సైతం లెక్కచేయకుండా వృద్ధులు,మహిళలు భారీగా పాల్గొనడం జరిగింది.

## పత్రికా ప్రకటన

**నెల్లూరు క్రైమ్,మే 2,ప్రభాతవార్త:** మీకు తెలియ జేయునది ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పని చేయుచున్న సబ్ జైళ్ళు,కావలి,ఆత్మకూరులలో వేస వి కాలములో ఎండ తీవ్రత మరియు పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న దృష్ట్యా జైళ్ళ శాఖ ముఖ్య కార్యాలయము,విజయవాడ వారి సూచనలు మేరకు 15/0 6/2024 వరకు ఖైదీలతో వారి బందువమిత్రులు మాట్లాడుటకు నిర్వహించు ఇంట ర్వ్యూ లు(ములాకత్)ఈ రోజు నుండి ఉదయం 08:00 గంటల నుంచి ఉదయం 11:00 గంటల వరకు,సాయంత్రం 04:00 గంటల నుండి 5:00 గంటల వరకు మార్చడమైనది.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీని గెలిపించండి



**సైదాపురం, మే2, ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని మండల సమన్వయకర్త తానంకి నానాజి, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలపై వివరిస్తూ గురువారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తానంకి నానాజీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణను అదే విధంగా తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌రావును గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దిలీప్‌చౌదరి, కృష్ణంరాజు, రమణయ్యనాయుడు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, రాపూరి ఏఎంసీ మాజీ చైర్మన్ మస్తాన్‌నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, వసంతలక్ష్మీ, జనార్ధన్‌నాయుడు, నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, దశయ్యనాయుడు, రమేష్‌బాబు, ఐటీడీపీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకురాలిని కాదు.. ప్రజా సేవకురాలిని



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి పారిశ్రామిక వైభవం తెచ్చేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పాడుగుపాడు పంచాయతీ పరిధిలో గురువారం ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న థర్మల్ స్టేషన్, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ స్థలాల్లో ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వం సహకారంతో దృష్టి పెడతానన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఉన్నారని, వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం పథకం కింద ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ ఒక్కొక్కరికి సంవత్సరానికి 15 వేల రూపాయలు, అదేవిధంగా 18 నుంచి 50 సంవత్సరాలు లోపు ఉన్న మహిళలకు నెలకు 1500, ప్రస్తుతం 3 వేలు ఉన్న పింఛన్‌ను 4 వేలకు పెంచడమే కాకుండా వికలాంగులకు 6 వేలకు పెంచేలా చంద్రబాబు మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. ఈ నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్, మద్యం, మట్టి మాఫియాలు తయారు అయ్యాయని, తెలుగుదేశం అధికారంలోకి రాగానే వాటి భరతం పడతామన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు మండలంలో ఉన్న కిసాన్ సెజ్‌లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పారిశ్రామిక కేడర్ ఏర్పాటు చేసేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా ప్రస్తుతం ఉన్న వలంటీర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి నెలకు వారికి 10 వేలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎవరైనా కొత్తవారు వచ్చి లేఅవుట్లు వేయాలంటే ఎకరాకు లక్షల్లో ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సి వస్తుందన్నారు. అటువంటి అవినీతి రాజకీయాలను తరిమికొట్టి ప్రజలకు సేవ చేసే వారినే ప్రజలు ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. తాను రాజకీయ నాయకురాలిని కాదని, ప్రజలకు సేవ చేసే సేవకురాలిని అని ప్రజల హర్షద్వానాల మధ్య తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకునే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్యామ్ సుందర్‌రెడ్డి, ధాత్రి కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాసులునాయుడు, కాటంరెడ్డి భరత్‌రెడ్డి, మసూద్, బీజేపీ నాయకులు రాఘవేంద్ర, సుబ్బారావు, చక్రవర్తి, జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి, మున్వర్‌బాషా, అల్తాఫ్, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## సర్వేపల్లిలో భారీ మెజార్టీతో గెలుస్తున్నాం



**ముత్తుకూరు,మే2,ప్రభాతవార్త :** సర్వేపల్లి ప్రజల అండదండలతో ఈ సారి భారీ మెజార్టీతో గెలుస్తానన్నారు.గురువారం ముత్తు కూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ,ముఖ్యమంత్రిగా చంద్రబాబునా యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను గెలువబోతున్నామన్నారు.దొరువులపాలెం పంచాయతీ నాకు మెట్టినిల్లు లాంటిదని,ఈ నియో జకవర్గంలో మెజార్టీ వస్తుందని తెలిపారు.అధికారంలోకి రాగానే మత్స్యకారేతర ప్యాకేజీకి ఇచ్చిన జీవో ప్రకారం పెండింగ్ 18,500 ప్రతి కుటుంబానికి అందిస్తామా న్నరు.స్థానికులకు ఉద్యోగాలు మెం డుగా ఉన్నాయన్నారు.సర్వేపల్లి అభివృద్ధి చెందుతుందన్నారు.టిడిపి పాలనలో ఏనాడు అవినీతి,అక్రమాలు జరగలేదని,వైసీపీలో ఇవి ఎక్కువైయ్యాయన్నారు.టిడిపి,బిజెపి కూటమిగా ఏర్పాడి ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చాయన్నారు.తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్‌ను కూడా గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహ న్‌రెడ్డి ,స్థానిక నాయకులు దువ్వూరు మురళీ,సాయిరెడ్డి,ఆలపాక సుధాకర్,సతీష్‌రెడ్డి,సునీల్‌రెడ్డి,బొనిగి ఆనందయ్య,మునుకూరు రవికుమా ర్‌రెడ్డి,ఈదూరు రామ్మోహన్‌రెడ్డి,పల్లికొండసీనయ్య,మామిడాల శ్రీనివాసులు,వేగుల కోదండరామయ్య,రాగాల శివకృష్ణ,శ్యామ్‌రెడ్డి,ఎస్సీ సెల్ పి.కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ సొసైటీ ర్యాంకింగ్‌లో మొదటిస్థానంలో నిలిచిన ఆదాని వరల్డ్ స్కూల్



**ముత్తుకూరు,మే2,ప్రభాతవార్త :** సైనిక్ స్కూల్ సొసైటీ ప్రణాళికా అమలు పరిచే విధానంలో దేశంలోని కొత్తగా ఏర్పరిచిన 19సైనిక్ స్కూల్స్‌లో కృష్ణపట్నంలోని ఆదాని వరల్డ్ స్కూల్ మొదటిస్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ సైనిక్ పాఠశాలల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా రాష్ట్రాలు,ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్యం(పిపిపి) మోడల్ సైనిక్ స్కూల్స్,రక్షణ మంత్రిత్వ శాఖ కింద 100కొత్త సైనిక్ స్కూల్స్‌ను స్థాపించే చొరవను భారత ప్రభుత్వం తీసుకుందని అందులో భాగంగా ఇదివరకే 19కొత్త స్కూల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందనితెలిపారు.విలువ ఆధారిత విద్యతో పాటుగా,దేశం యొక్క గొప్ప సంస్కృతి,వారసత్వంపై గర్వాన్ని పెంపొందించడానికి వీలు కల్పిస్తూ,ఆదే సమయంలో విద్యాపరంగా బలమైన,సాంస్కృతిక అవగాహన,మేధో ప్రవీణ,ఆత్మవిశ్వాసం,అత్యంత నైపుణ్యం,బహుకోణాలు,దేశభక్తి,స్వావలంబన,నాయకత్వ లక్షణాలతో కూడిన యువజన సమాజాన్ని సృష్టించడమే ఆదాని సైనిక్ స్కూల్ ముఖ్య ఉద్దేశమన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం,సాయుధ దళాలలో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచడం ఆదాని సైనిక్ స్కూల్ లక్ష్యం అని తెలిపారు.